ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :238 22 బుధవారం, జులై 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



## సన్న వడ్ల కుంభకోణం గతంలో జరిగిందేమో

ఈ ప్రభుత్వంలో అలాంటిదేమీ జరగలేదు

హరీష్ రావు తదితరుల విమర్శలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్

**హైదరాబాద్,జూలై21 ప్రజా వీక్షణం :**

ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా - సోషల్ మీడియాలో 2 లో

## నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా

వారికి కనీసం రూపాయి కూడా పరిహారంగా ఇవ్వరా

కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

పార్టీ తరపున ఒక్కో కుటుంబానికి 5 లక్షల సాయం అందచేత



**ఆదిలాబాద్,జూలై21 ప్రజా వీక్షణం :**



## కాక్రోచ్ పార్టీ ఆందోళనపై కేంద్రం అప్రమత్తం

విద్యార్థులతో చర్చించేందుకు సిద్ధమని సంకేతాలు

లాఠీ-ఛార్జ్‌లో గాయపడ్డ విద్యార్థులను పరామర్శించిన జెపి నడ్డా

**న్యూఢిల్లీ,జూలై21 ప్రజా వీక్షణం :**

నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో లోపాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ సోమవారం చేపట్టిన 'చలో పార్లమెంట్' యాత్ర ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో సీజేపీ ఆందోళనకు మిగతా 2 లో




## రైతులను ఆరుతడి పంటలవైపు మళ్లించాలి

- ఎల్‌నినోతో వర్షాభావంపై అధికారులతో చర్చలు
- కార్యాచరణతో ముందుకు సాగాలని
- స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశం

**రంగారెడ్డి,జూలై21 ప్రజా వీక్షణం :**

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉన్నందున రైతులను పండ్ల తోటలు, అరుతడి పంటల వైపు మళ్లించాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఎల్‌నినో ప్రభావంపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం తీవ్రత ప్రజలపై పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలపై దృష్టి పెట్టాలని అన్నారు. రైతులను తక్కువ నీరు అవసరమయ్యే పంటలు, పండ్ల తోటలు, అరుతడి పంటలు సాగు చేసేందుకు ప్రోత్సహించాలని సూచించారు. మిగతా 2 లో



## ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

కెకె కమిటీకి నివేదిక అందించిన కవిత

**హైదరాబాద్,జూలై 21 ప్రజా వీక్షణం :**

మిగతా 2 లో



## పార్లమెంట్లో ప్రతిపక్ష నేతలకు సమాధానం ఇవ్వరా

కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి చామల

**న్యూఢిల్లీ,జూలై21 ప్రజా వీక్షణం :**

పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు అడిగిన అంశాలకు కేంద్రం ఎందుకు సమాధానం చెప్పట్లేదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.




## హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని సెక్యూరిటీ సూచన

రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,జూలై21 ప్రజా వీక్షణం :**



## అసోంను ముంచెత్తిన వరదలు

భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలం

పదిమంది మృతి..లక్షలాది మంది నిరాశ్రయులు

**గౌహతి,జూలై21 ప్రజా వీక్షణం :**

అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వర్షాలకు అస్సాం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 794 గ్రామాలు మిగతా 2 లో



## ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్ మెరుపు ధర్నా

జంతర్‌మంతర్ ఆందోళనకారులపై లాఠీ-ఛార్జ్‌కు నిరసన

ప్రధాని మోడీ రాజీనామా చేయాలన్న రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జూలై21 ప్రజా వీక్షణం :**

భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ.. అణచివేత చర్యలు నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మిగతా 2 లో

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి

**హైదరాబాద్,జూలై21 ప్రజా వీక్షణం :**

మిగతా 2 లో






## ఎల్‌నినో సవాళ్లపై పక్కా ప్రణాళికలు

మిగతా 2 లో

సాగు,తాగునీటి సవాళ్లను ఎదుర్కొనేలా చర్యలు - డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జూలై21 ప్రజా వీక్షణం :**

ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎల్ నినోపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.




## ఎల్‌నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

- ప్రత్యామ్నాయ ప్రయత్నాల్లో ఉన్నాం
- వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి
- కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేయాలి
- హన్మకొండ కలెక్టరేట్‌లో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హన్మకొండ,జులై 21 ప్రజా వీక్షణం :**

మిగతా 2 లో

## జిహెచ్ఎంసి ఎన్నికల కోసమే ఇళ్ల నాటకం

ప్రజల నుంచి పదివేల కోట్లు వసూళ్లకు పన్నాగం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శలు

**హైదరాబాద్,జులై 21 ప్రజా వీక్షణం :**



జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తున్నాయనే ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడుతోందని బిజెపి దుయ్యబట్టింది. 7వేల ఇళ్లకు 10వేల దరఖాస్తులు వస్తాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.10వేల చొప్పున తీసుకుంటే ప్రభుత్వానికి రూ.వెయ్యికోట్ల రాబడి వస్తుందని, క్యూర్ పేరుతో ప్రజలకు ప్రభుత్వం పెయిన్ తెస్తోందని మిగతా 2 లో

ప్రజావీక్షణం దినపత్రిక

# జంతర్‌మంతర్ ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**న్యూఢిల్లీ,జూలై 21, ప్రజా వీక్షణం**

జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు,మహిళలు మరియు ఇతర ఆందోళనకారులపై పోలీసులు దురుసుగా వ్యవహరించి,లాఠీచార్జ్‌తో పాటు గ్యాస్ బాంబులు ప్రయోగించారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.ఈ ఘటనలో పలువురు గాయపడగా,బాధితులు ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా (ఆర్ఎంఎల్) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మంగళవారం ఆర్ఎంఎల్ ఆసుపత్రిని సందర్శించి,చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.బాధితులతో మాట్లాడి,ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.పిల్లలు,మహిళలు,శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై పోలీసులు ఈ విధంగా దాడులకు పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని,ఆ హక్కులను అణచివేసే విధంగా పోలీసులు వ్యవహరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు.బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు,వారికి అవసరమైన అన్ని విధాల అండగా ఉంటామని ఎంపీ భరోసా ఇచ్చారు.




# ప్రజాస్వామ్యంలో ఓటే అత్యంత కీలకమైన ఆయుధం

## బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్

**కేసముద్రం,జూలై21, ప్రజా వీక్షణం :**

కేసముద్రం గ్రామంలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియలో భాగంగా పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) మంద రజినికి అందజేసినట్లు బీజేపీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వారీగా అర్హులను గుర్తించి, ఫారాలను సేకరించి అధికారులకు సమర్పించినట్లు చెప్పారు. అదేవిధంగా, ఓటరు జాబితాలో మరణించిన వారి ఓట్లు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న డబుల్ ఓట్లు, మరియు అక్రమ వలసదారుల ఓట్లు మళ్లీ నమోదు కాకుండా ప్రతి బూత్ పరిధిలోని బీజేపీ బీఎల్ఏ-2 (బూత్ లెవెల్ ఏజెంట్లు)లు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన ఆయుధమని, కేసముద్రం మండల ప్రజలందరూ తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి వెంటనే సంబంధిత బీఎల్ఓలకు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిరంతరం నిర్వహించే ప్రక్రియ అని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు వ్యాప్తి చేసే తప్పుడు సమాచారాన్ని నమ్మి ప్రజలు అయోమయానికి గురికావద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

మొదటి పేజీ తరువాయి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు.కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నాయంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్న దని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేర్కొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఉత్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీ యమని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా అని నిలదీసింది. ప్రభుత్వ భూమిని రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు చేశారని ప్రశ్నించింది.

# ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్ మెరుపు ధర్నా

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర్నా సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నిన్న యువతపై లాఠీచార్జ్‌కు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చకు అంగీకరించలేదని అన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనం లేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మౌనం వీడాలని, నీట్ అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ మార్చ్ సందర్భంగా ఢిల్లీ పోలీసులు విద్యార్థులు, నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. విద్యార్థులపై అణచివేతకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు కాంగ్రెస్ నాయకులు లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసం ముందు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో పవన్ ఖేరా, పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షులు అమరీందర్ సింగ్ రాజా వారింగ్, దీపేందర్ హూడా, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల్ని బీజేపీ ప్రభుత్వం క్రూరంగా హింసించిందని, కానీ బాధ్యత వహించడానికి, పార్లమెంట్‌లో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ నేతల ధర్నాతో ఒక్కసారిగా ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ కాంగ్రెస్ ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకుని రాహుల్ గాంధీతో చర్చిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని రాహుల్ గాంధీకి నచ్చచెప్పేలా ప్రయత్నిస్తున్నారు. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో చర్చించారు. మరోవైపు, కాంగ్రెస్ శ్రేణులు రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తున్నారు.

# నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెచ్చిన ధాన్యం 30 రోజులు, 60 రోజులైనా కొనేటోడు దిక్కు లేదు.. సంచులు ఇచ్చేటోడు దిక్కులేదు. ఈ దిక్కు దివానం లేని ప్రభుత్వంలో అన్నదాతకు దిక్కులేని పరిస్థితి వస్తే ఆ పంటను కాపాడుకునే ఆ కొనుగోలు కేంద్రం దగ్గరే కాపు కాసి ఉన్నప్పుడు గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పంట కొనకపోవడం వల్ల గోడ కూలి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతుల కుటుంబాలకు కేటీఆర్ ఆర్థిక సాయం అందించారు. మే 6న లక్షెట్టిపేట మండలంలో పంటలు కాపాడుకునేందుకు వెళ్లి మృత్యువాత పడిన నలుగురు రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నలుగురు రైతులు చనిపోతే వారికి న్యాయం చేయాలని మా బీఆర్ఎస్ నాయకులు జీవన్ రెడ్డి, దివాకర్ రావు 8 గంటలు ధర్నా చేసినా.. దున్నపోతు మీద వాన పడ్డట్లు ప్రభుత్వం నుండి స్పందన రాలేదు. చివరికి ఏదో మొక్కుబడిగా ఒప్పుకున్నారు.. చూస్తాం.. చేస్తాం అని ఒప్పుకున్నరు.. కానీ ఈ రోజు వరకు దాదాపు 2 నెలలు గడిచిపోయినా స్పందన లేదు. కనీసం మానవత్వం అనే ఆలోచన కూడా లేదు. ఈ నలుగురు జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయిన తర్వాత నాకు దివాకర్‌రావు, జీవన్ రెడ్డి కలిసి ఫోన్ చేశారు. అన్నా పార్టీ తరపున మనమైనా ఏమన్నా చెప్పాలే.. ఎందుకంటే రైతులు ఇలా ఇబ్బంది పడుతున్నారు.. వారికి అండగా నిలబడాలన్నారు. ఆ రోజు మేం వరంగల్‌లో ఉన్నం.. రైతు సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నాం. అదే రోజు ఈ బాధాకరమైన సంఘటన జరిగింది. వెంటనే కేసీఆర్‌ను అడిగినం. మంచిర్యాల జిల్లాలో జరిగిన ఈ విషాదానికి పార్టీ తరపున తప్పకుండా మనం అండగా నిలబడదాం.. ఒక్కో రైతుకు రూ.5 లక్షలు వెంటనే ప్రకటించాలని కేసీఆర్ చెప్పారన్నారు. ఇవాళ శోకసంద్రంలో ఉన్న రైతు కుటుంబాలను నేను అడిగిన. ప్రభుత్వం నుంచి ఏమన్నా వచ్చిందా అమ్మా అని అడిగిన. రెండున్నర నెలలు అయిపోయింది.. మంచిర్యాలలో ఉన్నది కాంగ్రెస్ ఎమ్మెల్యే.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. జరిగింది ఒక విషాదం.. ఏ రాజకీయ పరమైన హడావిడి లేదు.. ఏ ఆర్భాటం లేదు.. ఏ ఎన్నిక లేదు.. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. నలుగురితో మాట్లాడుతుంటే ఒక్కొక్కరిది ఒక్కో బాధ. వాళ్లందరు చెప్పింది ఒక్కటే మాట.. ఇవాళ నలుగురు రైతులు చనిపోతే ఒక్క రైతుకు మాత్రమే రూ.5 లక్షలు వచ్చింది. అది కూడా ఎక్కడిది.. కేసీఆర్ పెట్టిన రైతు బీమా నుంచి రూ.5 లక్షలు ఇచ్చారు. కానీ మిగిలిన ముగ్గురికి రూ.5 లక్షలు కాదు కదా.. రూ.5 వేలు కాదు.. 5 పైసలు కూడా ప్రభుత్వం నుంచి సహాయం అందలేదని కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చేరకున్న కేటీఆర్ లక్షెట్టిపేట సమీపంలోని అంకతిపల్లిలోని వాసవీ ఫంక్షన్‌హాలుకు చేరుకుని రైతు సదస్సులో పాల్గొన్నారు.

# రైతులను ఆరుతడి పంటలవైపు మళ్లించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ దిశగా వ్యవసాయ, ఉద్యాన అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ, పాడి పరిశ్రమలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎల్‌నినో బారిన ప్రజలు పడకుండా చూసే బాధ్యత పూర్తిగా జిల్లా యంత్రాంగంపైనే ఉందని స్పీకర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలని, అవసరమైన చోట నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.కార్యక్రమం చివరలో వర్షపు నీటి సంరక్షణ కు సంబంధించిన తెలంగాణ జలసిరి పోస్టర్ విడదల చేశారు. ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, శంకర్, కాలే యాదయ్య ఇంకా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వివిధ విభగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో ప్రతిపక్ష నేతలకు సమాధానం ఇవ్వరా

మొదటి పేజీ తరువాయి

మంగళవారం రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీజేపీ పార్టీ మద్దతుదారు, కార్యకర్తలను కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడారు. ర్యాలీ సందర్భంగా సీజేపీ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేశారని అన్నారు. ఈ ఘటనలో పలువురు సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయని వెల్లడించారు. ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో సీజేపీ కార్యకర్తలను రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో కలిసి పరామర్శించినట్లు ఎంపీ చామల చెప్పుకొచ్చారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌తో ఎందుకు రాజీనామా చేయించట్లేదని ఎంపీ చామల నిలదీశారు. ప్రధాని మోదీని మూడోసారి ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను మోదీ పరిష్కరించే దిశగా ఎందుకు ముందుకు పోవట్లేదని నిలదీశారు. రైతులు హరియాణాలో ఆందోళన చేస్తున్నారని, వారిని ఎందుకు అడ్డుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# అస్సోంను ముంచెత్తిన వరదలు

మొదటి పేజీ తరువాయి

ప్రభావితమయ్యాయి. శివసాగర్, చరైడియో, జోర్హాట్, దిబ్రూఘర్, సోనిత్‌పూర్, బిస్వనాథ్, గోలాఘాట్, ధేమాజీ, తిన్‌సుకియా, నాగావ్, కర్బీ అంగ్లాంగ్, కాచర్, ఉదల్‌గురి, చిరాంగ్, కమ్‌రూప్, కమ్‌రూప్ (మెట్రో) జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆయా జిల్లాల్లో మొత్తం 3.62 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అధికారులు 101 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. మరోవైపు భారీ వర్షాలతో నదులకు వరదనీరు పోటెత్తుతోంది. నేమతిఘాట్ వద్ద బ్రహ్మపుత్ర, చెనిమారి (ఖోవాంగ్) వద్ద బుర్హిదిహింగ్, నాంగ్లాముఠాఘాట్ వద్ద దిసాంగ్, నుమాలిగఢ్ వద్ద ధన్‌సిరి (దక్షిణ), శివసాగర్ వద్ద దిఖౌ నదులు ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు వరదనీరు జనావాసాల్లోకి వచ్చింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే అనేక రోడ్లు దెబ్బతిన్నాయి. వర్షాలకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దాదాపు 19,100 హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. మరోవైపు, అస్సాంలోని కొన్ని ప్రాంతాల్లో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు చెరువులు, నదుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారుల సూచనలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.

# కాక్రోచ్ పార్టీ ఆందోళనపై కేంద్రం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

శాంతియుత పరిష్కారం చూపే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థి ప్రతినిధులతో చర్చలకు సిద్ధమని కేంద్రం ప్రకటించినట్లు సమాచారం. ఈ సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అందుకోసం ఆ దిశగా చర్యలు చేపట్టింది. విద్య మంత్రిత్వ శాఖ లేదా ఉన్నతాధికారుల స్థాయిలో విద్యార్థులతో సమావేశం నిర్వహించే ఆస్కారం ఉందని తెలుస్తోంది. దీంతో నీట్ నిర్వహించే పరీక్షా వ్యవస్థలో పారదర్శకతతో పాటు సంస్కరణల దిశగా ముందడుగు పడనుంది. సోమవారం చలో పార్లమెంట్ యాత్రలో విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని మంగళవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డా పరామర్శించారు. అనంతరం విద్యార్థులతో కేంద్రం చర్చలకు సుముఖంగా ఉందనే ప్రచారం ప్రారంభమైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్, పోటీ పరీక్షల్లో అవకతవకలతో పాటు పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థి లోకం భగ్గుమంది. దీంతో జాతీయ స్థాయిలో విద్యార్థుల నిరసనలు, నిరాహార దీక్షలు ఉధృతమయ్యాయి. దాంతో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి 'చర్చల కోసం తలుపులు తెరిచే ఉన్నాయని' కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మరో వైపు ఈ అంశంపై ప్రధాని మోదీకి విద్యావేత్తలతో పాటు సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఒంకోవైపు నీట్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని మోదీ తొలిసారి స్పందించారు. మంగళవారం న్యూఢిల్లీలో మంగళ్ మిలన్ పేరిట ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ ఘోర పాపమని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకూడదని స్పష్టం చేశారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ పేపర్ లీకులను నివారించడం జాతీయ బాధ్యత అని ప్రధాని మోదీ తెలిపారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సీజేపీ ప్రతినిధులు సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తమ 3 ప్రధాన డిమాండ్లతో కూడిన లేఖను కేంద్రమంత్రికి వారు అందజేసిన విషయం విదితమే. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తన ఎక్స్ వేదికగా వివరించిన సంగతి తెలిసిందే.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరఫున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర మీద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# జిహెచ్‌ఎంసి ఎన్నికల కోసమే ఇళ్ల నాటకం

మొదటి పేజీ తరువాయి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఎద్దేవా చేశారు. నాంపల్లిలో భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యూర్‌లో శాస్త్రీయ బద్ధమైన పన్నుల విధానం లేదు. ట్యాక్స్ దోపిడీతో ప్రజలపై భారం పడుతుంది. ఈ చట్టాన్ని రెసిడెన్షియల్ అసోసియేషన్లు వ్యతిరేకిస్తున్నాయి. ఇది సరైన చట్టం కాదు. ఎవరితోనూ చర్చించకుండా దీన్ని అమలు చేస్తున్నారు. ‘‘రాజీవ్ స్వగృహ పేరుతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఇళ్లు అలాగే ఉన్నాయి. వాటికి మరమ్మతులు చేసి పేదలకు ఇవ్వాలి. క్యూర్‌పై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాకే చట్టాన్ని అమలు చేయాలన్నారు. రూ.వెయ్యి కోట్ల కోసం పేదల నుంచి రూ.10వేలు తీసుకోవడం సరికాదని రామచందర్‌రావు అన్నారు.

# ఎల్‌నినో సవాళ్లపై పక్కా ప్రణాళికలు

ఈ సదస్సుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి గ్రామంలో ఎల్ నినోపై అవగాహన కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. పగటి పూట సోలార్ విద్యుత్ వినియోగం పెంచి ఆర్థిక భారం తగ్గిస్తామని చెప్పారు. ఎల్ నినో కారణంగా వర్షాకాలంలోనూ వేసవిలో ఉన్నంత విద్యుత్ డిమాండ్ ఉందని వివరించారు. గ్రిడ్ స్థిరత్వానికి స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాల వారీగా కూడా ఎల్ నినో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

# సన్న వడ్ల కుంభకోనం గతంలో జరిగిందేమో

మొదటి పేజీ తరువాయి

వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీశ్ రావును మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి వద్ద ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఈ సందర్భంగా ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆ కమిటీ చైర్మన్‌తో ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మన్‌గా కె. కేశవరావును నియమించింది.

# ఎల్‌నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రవాణా / బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలని అన్నారు.దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి అవసరాలకు సరిపడా నీటి లభ్యతపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి అందించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పైస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం ద్వారానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడగలమని మంత్రి అన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
3
22 బుధవారం, జూలై 2026
www.prajaveekshanam.in

# కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర తెలుగుదేశం పార్టీది

బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల : జూలై 21 ( ప్రజా వీక్షణం )

తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా రూ.100/- లతో సభ్యత్వ నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నాగరాజుపాలెం గ్రామానికి చెందిన షేక్ ఖతీజాబీ,కర్లపాలెం మండలం బోలాయపాలెం గ్రామానికి చెందిన పిట్టు శివశంకర్ రెడ్డి మరణించగా వారికి తెలుగుదేశం పార్టీ రూ.5 లక్షలు ప్రమాద భీమా పత్రం బాధితుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది అని అన్నారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం,బలగం పసుపు సైన్యం సంక్షేమం కోసం వందల కోట్లు వెచ్చించిన తెలుగుదేశం పార్టీ వంద రూపాయలతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.





# నాగారం సింగిల్ విండో చైర్మన్ రేస్ లో ప్రేమ్ కుమార్..

దేవరకద్ర జులై 21 ప్రజా విక్షణం



మండల పరిధిలోని నాగారం సింగల్ విండో చైర్మన్ పదవి రేసులో చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, ఉన్నట్లు తెలిసింది. సింగల్ విండో చైర్మన్ పదవి కాలంతో ముగియడంతో ఈ పదవి కోసం కొందరు నాయకులు పోటీ పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని అందులో మొదటగా ప్రేమ్ కుమార్ ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద నాగారం సింగల్ విండో చైర్మన్ పదవి ప్రేమ్ కుమార్ కు ఇస్తేనే చుట్టుపక్కల గ్రామాల రైతులకు అతను అండగా ఉంటాడని ప్రజలు రైతులు అంటున్నారు. ఎమ్మెల్యే కూడా ప్రేమ్ కుమార్ మోగ్గుచూపుతున్నట్లు నాయకుల ద్వారా తెలిసింది.

# నేడు 'తల్లికి వందనం' రెండో విడత నిధుల విడుదల:...ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి

67.47 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ

రూ. 10,120.78 కోట్ల భారీ నిధుల కేటాయింపు.. 47,555 మంది అంగన్వాడీ కార్యకర్తలకు లబ్ధి

కూటమి ప్రభుత్వం ఘనంగా హామీలు అమలు

పోలవరం / ఏలూరు:జులై 22 (ప్రజా వీక్షణం)



కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ రోజు అనగా (బుధవారం) రెండో విడత 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పోలవరం నియోజకవర్గ శాసన సభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఈ పథకం కింద భారీగా నిధులను కేటాయిం చిందని పేర్కొన్నారు .రాష్ట్రవ్యాప్త ంగా మొత్తం 67,47,190 మంది విద్యార్థు ల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి ఈ రోజు నేరుగా నగదు జమ చేయడం జరుగుతుం దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అలాగే విద్యా ర్థుల తల్లులతో పాటు 47,555 మంది అంగన్వాడీ కార్యకర్తలకు సైతం ఈ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, కూటమి ప్రభుత్వం ఈ పథకం కోసం రూ. 10,120.78 కోట్లను కేటాయించిందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా వెల్లడించారు.

# డిసెంబర్ నాటికి ఏలూరులో రహదారుల అభివృద్ధి వేగవంతం





15వ ఆర్థిక సంఘం నిధులతో గాయత్రీ నగర్‌లో సిమెంట్ రోడ్డు పనుల పరిశీలన

36 కోట్ల నిధులతో బృహత్ ప్రణాళిక సిద్ధం: ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు (జూలై 21):(ప్రజా వీక్షణం)

ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి సూచికలైన ప్రగతి ప్రణాళికల ను దశలవారీగా విస్తరించుకుంటూ వస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. మంజూరవుతున్న నిధులనన్నింటినీ ఒడిసిపట్టి, డిసెంబర్ నెలాఖరు నాటికి ప్రాధాన్యతాక్రమంలో రహదారుల అభివృద్ధిని మరింత వేగవం తంగా పూర్తి చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు .ఏలూరు 13వ డివిజన్ మాదేపల్లి రోడ్డులోని గాయత్రీ నగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు 19 లక్షలతో నూతనం గా నిర్మిస్తున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవా డ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనా యుడుతో కలిసి పరిశీలించా రు. తొలుత వారికి స్థానికులు, కూటమి నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న రహదారిని వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, నాణ్యతా ప్రమా ణాలను కచ్చితంగా పాటించాలని అధికా రులకు, కాంట్రాక్ట ర్‌కు ఎమ్మెల్యే ఆదేశా లు జారీ చేశారు .అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... ఏలూరు నియోజ కవర్గంలో రహదారుల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామ ని తెలిపా రు. దానిలో భాగంగా డిసెంబర్ నెలాఖ రు నాటికి 21 కోట్ల ఈడా నిధులు,11 కోట్ల ఎన్‌క్యాప్ నిధులు, మరియు 15వ ఆర్థిక సంఘం 9వ ఇన్‌స్టాల్‌మెంట్ నుండి 4 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణానికి బృహత్ ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ ఆ పనులన్ని ంటినీ ముం దు ఓకు తీసుకెళ్తామని, డిసెంబ ర్ నెలాఖరు నాటికి 90 శాతం పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమి క అవసరాలను తీర్చడమే లక్ష్యంగా



పనిచేస్తున్నామని పేర్కొన్న ఆయన, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో గోదావరి జలాలు సైతం అడుగంటిన నేపథ్యంలో నగరవాసులు త్రాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు.ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడు తూ... ఎమ్మె ల్యే బడేటి చంటి సారథ్యం లో ఏలూరు నియోజకవర్గం అభివృద్ధిప థం లో శరవేగంగా పయనిస్తోందని కొని యాడా రు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూ టీ మేయర్ కర్రి శ్రీనివాస్, టీడీపీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వీరంకి పండు, క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, కో క్లస్టర్ ఇంచార్జ్ మెరుగుమాల శ్రీను, డివిజన్ ఇంచార్జ్ మెరుగుమాల ఏసు మణి, డివిజన్ ప్రెసిడెంట్ ఊడి రాజశేఖర్, బీజేపీ నాయకులు శేషు మరియు వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలే లక్ష్యం: ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్





ధర్మాజీగూడెంలో రోడ్డు అభివృద్ధి పనుల పరిశీలన

నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు ఆదేశం

స్థానికులు, కార్యకర్తలతో కలిసి సరదాగా టీ ముచ్చట్లు

లింగపాలెం (ధర్మాజీగూడెం):జులై 21 (ప్రజా వీక్షణం)

ప్రజలకు మెరుగైన, సురక్షితమైన రహదారి సౌకర్యాలను అందించడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. లింగపా లెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో రూపుదిద్దుకుంటున్న రహదారి అభివృద్ధి పనులను మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతి, వేగం మరియు నిర్మాణ నాణ్య తను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలు సుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు."అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితం గా పాటించాలి. ప్రజల అవసరాలకు అనుగుణంగా, సుదీర్ఘకాలం మన్నేలా నిర్మాణ బాధ్యతలు ఉండాలి." అని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నా రు.పరిశీలన అనంతరం ఎమ్మెల్యే రోషన్ కుమార్ నూతనంగా నిర్మిస్తున్న రహదా రిపై స్థానిక నాయకులు, కార్యక ర్తలతో కలిసి కాలినడకన పర్యటిం చారు. గ్రామంలోని సమస్యలను, ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక టీ కొట్టు వద్ద కార్యక ర్తలతో కలిసి సరదాగా టీ సేవిస్తూ, చిరునవ్వులతో ఆత్మీయంగా ముచ్చటిం చారు. ఎమ్మెల్యే తమ మధ్య సాధారణ వ్యక్తిలా కలిసిపోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రెండో రోజుకు చేరిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన

సేవలను పరిగణనలోకి తీసుకొని క్రమబద్ధీకరణ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 21

(ప్రజా వీక్షణం)

రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవలను రాబోయే అధ్యాపకుల నియామకాల్లో పరిగణనలో కి తీసుకోవడంతో పాటు, వారి సేవలను తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్లో నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళ న మంగళవారం రెండో రోజుకు చేరు కుంది. సహాయ ఆచార్యులు క్యాంపస్ ముఖద్వారం వద్ద ఎండలోనే మోకాళ్లపై కూర్చుని తమ నిరసనను తెలియజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వ విద్యాలయాల్లో కొత్త అధ్యాపకుల నియామక ప్రక్రియను ప్రారంభించడం స్వాగతించదగ్గ విషయ మే అయినప్ప టికీ, ఎన్నో సంవ త్సరాలుగా విద్యార్థుల కు నాణ్యమైన విద్యనందిస్తూ విశ్వ విద్యాలయాల అభి వృద్ధికి అంకితభా వంతో సేవలం దిస్తు న్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవలకు న్యాయం చేయకుండా నియా మకాలు చేపట్టడం బాధాకరమని ఆవేద నను వ్యక్తం చేశారు. రాబోయే నియా మకాల్లో కాంట్రాక్ట్ సేవా కాలాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులకు అవసర మైన బోధనా అనుభవ ంగా గుర్తిం చాలని, ప్రస్తుత కాంట్రాక్ట్ అసిస్టె ంట్ ప్రొఫెసర్లను నియామకాలకు ముం దే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరా రు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేత నాలతో విధులు నిర్వహిస్తున్న




ఆచార్యులకు ఉద్యోగ భద్రత కల్పించడం ప్రభుత్వ నైతిక బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకునే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ విశ్వవి ద్యాలయ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ హీరా బట్టు, నాయకత్వం వహించగా, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి.ప్రశాంతి, సభ్యులు డాక్టర్ లిఖిత, డాక్టర్ శ్రీరాముడు, డాక్టర్ బాబులు, డాక్టర్ ఎఫ్రైమ్ బాబు, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ పుత్రయ్య, డాక్టర్ మదన్ మోహన్, క్యాంపస్ కు చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా నినదించారు. ఆందోళనలో పాల్గొన్న అధ్యాపకులు తమ సేవలకు తగిన గుర్తింపు లభించే వరకు, అలాగే ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# చైర్మన్ ఘంటా వెంకట శ్రీను సారథ్యంలో 'జి.ఎన్.ఆర్' సరికొత్త రికార్డు!






### కలెక్టర్ చేతుల మీదుగా 'షైనింగ్ స్టార్' అవార్డు అందుకున్న 10వ తరగతి విద్యార్థి వేమ అజయ్ బాబు ..

### రూ.20,000 నగదు ప్రదానం

**టి. నర్సాపురం/బొర్రంపాలెం జులై 20 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా, టి. నర్సాపురం మండలం, బొర్రంపాలెం గ్రామంలోని ప్రముఖ విద్యాసంస్థ జి.ఎన్.ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి వేమ అజయ్ బాబు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రతిష్టాత్మక 'షైనింగ్ స్టార్' (ప్రతిభ) అవార్డును కైవసం చేసుకున్నాడు. ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, చేతుల మీదుగా అజయ్ బాబు ఈ పురస్కారాన్ని అత్యంత వైభవంగా అందుకున్నారు. ఈ సందర్భంగా (జీ ఎన్ ఆర్) ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ ఘంటా వెంకట శ్రీను మాట్లాడుతూ "మా పాఠశాల విద్యార్థి వేమ అజయ్ బాబు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం బొర్రంపాలెం గ్రామానికి, అలాగే మన టి. నర్సాపురం మండలానికే ఎంతో గర్వకారణం. ఈ విశిష్ట విజయానికి పూర్తి సహకారం అందించిన తల్లిదండ్రులకు, నిరంతరం శ్రమించిన మా ఉపాధ్యాయ బృందానికి నా హృదయపూర్వక అభినందనలు." అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు బొర్రంపాలెం గ్రామస్థులు విద్యార్థి వేమ అజయ్ బాబును ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# నేడు పోలవరం నియోజకవర్గ స్థాయి టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు

### అధ్యక్షత వహించనున్న ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

### హాజరుకావాలని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు పిలుపు

**బుసరాజుపల్లి (పోలవరం):జులై 22(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఈ రోజు అనగా బుధవారం (22-07-2026) ఉదయం 10:00 గంటలకు బుట్టాయిగూడెం మండలం బుసరాజుపల్లిలోని నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన జరగనున్న ఈ ముఖ్యమైన సమావేశానికి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేస్తూ---నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నీటి సంఘం అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు మరియు పార్టీ కార్యవర్గ సభ్యులందరూ సమయపాలన పాటిస్తూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరింది.



# బడుగు విజయరత్నం మృతి

### టీడీపీ నేతల నివాళి

**బాపట్ల : జూలై 21 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బడుగు నాగేశ్వరావు తల్లి బడుగు విజయరత్నం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాగిత నాగభూషణం కుమారి మరియు దగ్గుమల్లి రాణి విజయరత్నం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుష్పగుచ్ఛాలతో అలంకరించిన పార్థివ దేహం వద్ద కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం బడుగు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూలమాలలతో పార్థివ దేహం వద్ద కాగిత నాగభూషణం కుమారి, దగ్గుమల్లి రాణితో పాటు పలువురు నాయకులు నివాళులర్పించారు. బడుగు విజయరత్నం ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు .



# ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు కలిదిండి పోలీసుల వినూత్న చర్యలు





**కలిదిండి:జులై 21(ప్రజా వీక్షణం)**

రాష్ట్ర రహదారిపై వరుస ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, (ఐ పీ ఎస్) ప్రత్యేక చొరవ చూపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, కైకలూరు సీఐ వి. రవికుమార్ పర్యవేక్షణలో కలిదిండి ఎస్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో ప్రత్యేక రోడ్డు భద్రతా చర్యలు చేపట్టారు. అలాగే కలిదిండి మండల ఓం మద్వానిగూడెం నుండి కోరుకొల్లు వరకు ఉన్న రాష్ట్ర రహదారి పై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర మలుపులు, వాహనాలు అతివేగంగా వెళ్లే ప్రాంతాల ను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించారు. వాహనదారులను ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు ఆయా ప్రాణాంతక ప్రాంతాల్లో 65 రెట్రో రిఫ్లెక్టివ్ హెచ్చరిక డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సూచనలతో ప్రమాదాల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఈ చర్యలు చేపట్టామన్నారు. ఈ రెట్రో రిఫ్లెక్టివ్ డ్రమ్ములు పగటి పూటతో పాటు రాత్రి వేళల్లో కూడా వాహనదారులకు చాలా దూరం నుంచే స్పష్టంగా కనిపించేలా కాంతిని పరావర్తనం చేస్తాయన్నారు. దీనివల్ల డ్రైవర్లు ముందే అప్రమత్తమై వేగాన్ని తగ్గించుకోవడానికి వీలవుతుందని, తద్వారా అమాయకుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసమే ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని, వాహనదారులు సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

# ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

### ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం)బాపట్ల జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వరమ్మ

**బాపట్ల : జూలై 21 ( ప్రజా వీక్షణం )**

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని మరియు వారి న్యాయమైన హక్కులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై31న నిర్వహించ తలపెట్టిన "చలో కలెక్టరేట్" కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ...ఆశా కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ వేతనాల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలు హక్కులను కాపాడాలని కోరారు. ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోపిడీ చేయడం మానుకోవాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ. 26,000 కు తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల సాధన కోసం జూలై 31 వ తేదీన నిర్వహించే "చలో కలెక్టరేట్" మహాధర్నాను ఆశా మరియు ఇతర స్కీం వర్కర్లందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని యం.వెంకటేశ్వరమ్మ పిలుపునిచ్చారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం)బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షులు కె. శరత్, కోటమ్మ,అనురాధ,నాగరాజా తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు నగరంలో తాగునీటి ఎద్దడి తీర్చండి!





### జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందజేసిన మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు

**ఏలూరు:జులై 21(ప్రజా వీక్షణం)**

ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆదేశాల మేరకు ఏలూరు నగర ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు మరియు కో-ఆప్షన్ సభ్యు లు పాల్గొన్నారు. నగరంలోని పలు డివిజన్లలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, ప్రజలు పడుతున్న ఇబ్బందు లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, సురక్షితమైన తాగునీటిని నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మేయర్ పేర్కొన్నారు. వినతిపత్రం స్వీకరించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సానుకూలంగా స్పందిస్తూ, నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మాజీ వార్డ్ సభ్యురాలు మృతి..

దేవరకద్ర జులై 21 ప్రజా విక్షణం



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్టీసీ డ్రైవర్ వహీద్ అలీ, సతీమణి మాజీ వార్డు సభ్యురాలు హమీదా బేగం, మంగళ వారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. ఆమె మృతి పట్ల మున్సిపల్ సిబ్బంది వారు పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

# విద్యార్థులకు 'తల్లికి వందనం' కొండంత అండ!





**మంగళగిరిలో లబ్ధిదారులతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి**

**ఆర్థిక సాయం వినియోగంపై ఆరా.. పలు సలహాలు, సూచనలు స్వీకరించిన మంత్రి**

మంగళగిరి జులై 21 (ప్రజా వీక్షణం)

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం క్షేత్రస్థాయిలో విద్యార్థుల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని 'తల్లికి వందనం' లబ్ధిదారులైన విద్యార్థుల తల్లులతో మంగళగిరి బైపాస్ రోడ్డులోని కొండపనేని టౌన్ షిప్ పార్క్‌లో మంత్రి ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదా రులతో మంత్రి నేరుగా ముచ్చటిస్తూ పథకం అందుతున్న తీరును ఆరా తీశా రు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయ ం పిల్లల చదువులు, పుస్తకాలు, విద్యావసరాలకు ఏ విధంగా ఉపయోగ పడుతోందనే విషయాలను తల్లులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పథకం అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు వారి నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించా రు. పేదరికం వల్ల ఏ ఒక్క విద్యార్థీ చదు వుకు దూరం కాకూడదన్నదే ప్రభు త్వ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమ ంలో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థుల తల్లులు మంత్రికి తమ కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సాయం తమ కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.

## దశాబ్దాల కల సాకారం.. లక్ష్మయ్య వాగు మైనర్ బ్రిడ్జికి రూ.1.79 కోట్ల నిధులు మంజూరు

కంచికచర్ల, జూలై 21 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు సులభతరం చేసేలా కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి మరో ముందడుగు పడిందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. కంచికచర్ల మండలంలోని పలు గ్రామాలను అనుసంధానం చేసే కీలకమైన చెవిటికల్లు--వత్సవాయి రహదారి (ఎస్ హెచ్ -030)లో 0/10 కి.మీ వద్ద లక్ష్మయ్య వాగుపై మైనర్ బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.179.00 లక్షలు (రూ.1.79 కోట్లు) పరిపాలనా అనుమతి లభించిందని ఆమె వెల్లడించారు. ఈ మేరకు రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ జీ వో ఆర్ టీ నెం.398, తేదీ 20-07-2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... లక్ష్మయ్య వాగు బ్రిడ్జి పునర్నిర్మాణం కంచికచర్ల మండల ప్రజల ఎన్నో దశాబ్దాల చిరకాల స్వప్నమని అన్నారు. ఈ వంతెన నిర్మాణంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. నందిగామ నియోజకవర్గంలో ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభివృద్ధికి నిదర్శనమని చెప్పారు.?లక్ష్మయ్య వాగు బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.1.79 కోట్ల నిధులు మంజూరు చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, నందిగామ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.



# సొసైటీలు రైతులకు మెరుగైన సేవలు అందించాలి





**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 21 (ప్రజా వీక్షణం)

రైతులకు సొసైటీలు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. తాడేపల్లిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనం గా ఏర్పాటుచేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడు తూ రైతుల క్షేమమే సొసైటీల ప్రధాన కర్తవ్యమని, రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరించి తగిన తోడ్పాటు అందించాలన్నారు. తాడేపల్లిగూడెం సహకార సంఘం 34 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రైతులకు ఎరువుల విక్రయాలను ప్రారంభించారని తెలిపారు. రైతులకు సంబంధించిన ఎరువులన్ని అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ ఇన్‌పుట్లను సొసైటీల ద్వారానే అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులపై భారీ సబ్సిడీ అంది స్తూ వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యమ ంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమ ంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాయని వివరించారు. తాడేపల్లి గూడెం సొసైటీలో ఎరువుల విక్రయాలు ప్రారంభం కావడం వల్ల పరిసర ప్రాంతాల రైతులు అవసరమైన ఎరువులను స్థానికంగానే సులభంగా పొందే అవకాశం కలుగుతుందని, ఇది రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షుడు సిద్ద వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి బాబి,కేశవభట్ల విజయ్, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వర రావు, వాడపల్లి విజయ్, పసుమర్తి రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇలా ఉంటే వెళ్ళేది ఎలాగా..

దేవరకద్ర జూలై 21 ప్రజా విక్షణం



మున్సిపల్ కేంద్రంలో నాల్గవ వార్డులో వర్షం నీరు ఇలా ఉంటే వెళ్ళేది ఎలాగా అని ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు పెరుకు మాత్రమే రోడ్డు వేశారు కానీ కనీసం వర్షం నీరు వెళ్లేందుకు దారి కూడా ఏర్పాటు చేయలేదు. అధికారులు ఇప్పటికైన చర్యలు తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూని పూర్తిగా నియంత్రించగలం





**పురపాలక సంఘం కమిషనర్ ఏసుబాబు**

తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 21 (ప్రజా వీక్షణం)

ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూని పూర్తిగా నియంత్రించగలమని పురపాలక సంఘం కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవం 2026 పురస్కరించుకుని తాడేపల్లి గూడెం పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ లో మంగళవారం ఆయన అధ్యక్షతన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ జూలై నెలను జాతీయ డెంగ్యూ మాసోత్సవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి దోమల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డెంగ్యూ నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డెంగ్యూ నివారణలో "3సీ సూత్రాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని గుర్తించడం, వాటిని శుభ్రం చేయడం, నీటి నిల్వ పాత్రలను తప్పనిసరిగా మూతలతో కప్పి ఉంచడం వంటి చర్యలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు ఇంటింటికీ వెళ్లి జ్వర సర్వే నిర్వహించాలని, జ్వరం గాని డెంగ్యూ లక్షణాలు కనిపించిన వారిని వెంటనే వైద్య పరీక్షలకు పంపించి సంబంధిత వైద్యాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి వార్డులో ఫాగింగ్, దోమల మందు పిచికారీ, లార్వా నిర్మూలన చర్యలను నిరంతరం చేపట్టాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో, ఖాళీ స్థలాల్లో, నిర్మాణ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డెంగ్యూ వ్యాధిని పూర్తిగా అరికట్టాలంటే ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని వివరించారు. ఈ సమావేశంలో మలేరియా వైద్యులు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, హెల్త్ సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో ఎక్సైజ్ వాహనాల బహిరంగ వేలం

**రూ. 75 వేల ప్రభుత్వ ధర... వేలంలో వచ్చిన ఆదాయం రూ. 90 వేలు!**

జంగారెడ్డిగూడెం, జులై 21:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన 10 వాహనాలకు మంగళవారం స్థానిక స్టేషన్ ప్రాంగణంలో అధికారులు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ. 90,000 ఆదాయం సమకూరినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జి. పాండురంగారావు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టుబడిన 10 వాహనాలకు సంబంధించి ప్రభుత్వం ప్రారంభ ధరగా రూ. 75,000 నిర్ణయించిందని, అయితే వేలంలో పాల్గొన్న పోటీదారుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో ధర పెరిగి రూ. 90,000 కు పాట పాడడం జరిగిందని తెలిపారు. పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలం పాట కార్యక్రమంలో స్థానిక స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనుబాబు, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. ఎన్. ఎస్. సుబ్రహ్మణ్యంతో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నియోజక వర్గంలో ఎస్ ఐ ఆర్ పూర్తి చేసేందుకు బిఎల్ లు కృషి చేయాలి.. ఎమ్మెల్యే జిఎంఆర్










**దేవరకద్ర,జూలై 21 ప్రజా విక్షణం**

నియోజకవర్గం లో ఎస్ ఐ ఆర్ పూర్తి చేసినందుకు బి ఎల్ వోలు కృషి చేయాల్సిన బాధ్యత ఉన్నది అని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారందేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిన్నచింతకుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల బి ఎల్ ఎ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, మండల మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎస్ఐఆర్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని, 100 శాతం సర్ పూర్తయిన బూత్ లకు సంబంధించిన బి ఎల్ ఏ లను ఎమ్మెల్యే సన్మానించినరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. ఎస్ఐఆర్ పక్రియ 100% పూర్తయ్యేలా ప్రతి బిఎల్ఎ కృషి చేయాలని, షిఫ్టెడ్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆగస్టు 3వ తేదీ వరకు ఎస్ ఐ ఆర్ గడువున్నప్పటికీ, ఈనెల 25వ తేదీనే సర్ డెడ్లైన్ గా భావించి, ప్రతి బూత్ లో 100% ఎస్ఐఆర్ పక్రియ పూర్తిచేయాలని ఆయన కోరారు. బిఎల్ఏ లు, గ్రామ కాంగ్రె ఓస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ పాలకులు, మళ్లీ అధికార ంలో కి వస్తామని పగటి కలలు కంటు న్నారని, ఎన్ని పగటి కలలు కన్నా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని ఫైర్ అయ్యారు. స్వయానా మాజీ ముఖ్య మంత్రి కూతురు కవిత బీఆర్ఎస్ ఈ జన్మలో అధికారంలోకి వచ్చేది లేదని చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. పార్టీ కార్యక్రమాలలో కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని, ప్రభుత్వంపై బిఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలన్నారు. అని ఆయన అన్నారు .పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని, వరుస క్రమం లో అవకాశాలు ఇస్తామని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అవకాశాలు కల్పించే బాధ్యత నాదని ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు .బిఆర్ఎస్ పార్టీ యూట్యూబ్ ఛానల్ లు పెట్టుకుని ఎంత దుష్ప్రచారం చేసిన ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు .రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో దేవరకద్ర నియోజక వర్గంలో గెలిచి, రెండో సారి దేవరకద్ర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తమని ఆయన తెలిపారు .ఉమ్మడి జిల్లాలో 14 కు 14 సీట్లను కైవసం చేసుకుంటామని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రెండోసారి అధికారంలోకి వస్తామని, 2034 వరకు ఇక్కడ అధికారంలో ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే జియంఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలకు రూ.10 లక్షలు భారీ విరాళం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 21 (ప్రజా వీక్షణం)**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రూ.10 లక్షలు భారీ విరాళం అందించి తన గొప్ప మనస్సును ఘనంగా చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 విధానంలో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రూ 10 లక్షలతోపాటు వాసవి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం రూ.5 లక్షలు, చలంచర్ల మురళి రూ.2 లక్షల విరాళాలను స్థానిక కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో కాలంగా సొంత భవనం లేకపోవటంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు. ప్రస్తుతం దాతల సహకారంతో అన్ని హంగులతోకూడిన నూతన కళాశాల భవనం నిర్మిస్తుండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఈ సమస్య తన హయాంలో పరిష్కరించడం పట్ల ఎంతో గర్వకారణంగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ముందుకొచ్చి విరాళాలు అందజేయడం అభినందనీయమని ప్రశంసించారు. విద్య కోసం చేసే వ్యయం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. విద్యకు చేసే ప్రతి రూపాయి ఖర్చు సమాజ భవిష్యత్తుపై పెట్టుబడిగా నిలుస్తుందన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలనే ఉద్దేశంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నన్నయ విశ్వవిద్యాలయం వద్ద క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా మంత్రి లోకేష్ లు విద్యారంగంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాబోధన జరగాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పవర్ మెక్ ఫౌండేషన్ సహకారంతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**తాడేపల్లిగూడెం జులై 21 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో ఉన్న ఎంపీపీ నెం.1 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పవర్ మెక్ ఫౌండేషన్ సహకారంతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నోట్ పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలపాటి కృష్ణకుమార్, కార్యదర్శి ముత్తా శ్రీధర్ గుప్తా, కోశాధికారి పులవర్తి ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న 136 మంది విద్యార్థులకు మొత్తం 544 నోట్ పుస్తకాలతో పాటు పెన్సిల్, స్కేల్, ఎరేజర్‌తో కూడిన పౌచ్‌లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి చేయూతనందించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్ర మాలకు ఎల్లప్పుడూ ముందుండే వాసవి క్లబ్‌కు సహకరించిన సబ్జా కిషోర్ కుమార్, లక్ష్మీ దంపతులకు క్లబ్ ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడియాల కృష్ణమూర్తి, నాగగీతా వాణి, పాబోలు చంటి, పెనుగొండ శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ రాష్ట్ర నాయకులు ఆలపాటి అచ్యుతలక్ష్మి, కొండూరి పద్మలత, భాజపా మండల ఉపాధ్యక్షుడు చింతల కొండయ్య, పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, కుమారి తదితరులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం చెల్లించాలి

**45.72 కాంటూరు పరిధిలోని ముంపు బాధితులకు న్యాయం చేయాలి**

**కూక్కునూరులో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ భారీ ధర్నా**

**కుక్కునూరు:జులై 21(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరికీ 2022 కటాఫ్ తేదీ ప్రకారం ఆర్ అండ్ ఆర్ (పునరావాస) నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జులై 21 మంగళవారం నాడు కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్.కె. గౌస్ మాట్లాడుతూ, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు వదులుకొని సర్వస్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు 2027 లోపే పూర్తిస్థాయిలో ఆర్ అండ్ ఆర్ పరిహారం చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లాలో ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం.. ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల్లోనూ మండలాన్ని యూనిట్‌గా గుర్తించి నష్టపరిహారం అందించాలని కోరారు. ముఖ్యంగా 45.72 కాంటూరు పరిధిలో ఉన్న కుక్కునూరు మండల ంలోని బి, సి, డి బ్లాకులు, బెస్తగూడెం, ఉప్పరి మద్దిగట్ల సహా 32 గ్రామాలు, అలాగే వేలేరుపాడు మండలంలోని పడమర మెట్టగూడెం, కుర్రాజులగూడెం, చాగరపల్లి, శుద్ధగుంపు, నడిమి గుమ్ము, మద్దిగట్ల తదితర గ్రామాల బాధితులందరికీ పునరావాస పరిహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, కుక్కునూరు మండల కార్యదర్శి కంగాల కల్లయ్య, పీ వో డబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎస్.కె. మున్ని, డివిజన్ మరియు మండల నాయకులు వీరబాబు, వెంకటే శ్వర్లు, దేవయ్య, ఆదయ్య, జోగయ్య, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# అమ్మ తల్లి చల్లంగా చూడమ్మా.. ఘనంగాబోనాల పండుగ..

**దేవరకద్ర జూలై 21 ప్రజావి క్షణం**

అమ్మ పోచమ్మ తల్లి చల్లంగా చూడాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని పెద్ద రాజమురు, అడవి అజిల పురం, దాడి తండా, గోపాలపురం, తదితర గ్రామంలో ప్రజలు ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు . బోనాల పండుగ సందర్భంగా మహిళలు కొత్త బట్టలు ధరించి బోనపు కుండలను అలంకారం చేసి తలపై పెట్టుకుని పుర వీధుల గుండా ఊరేగింపుగా వచ్చి పోచమ్మ ఆలయం వద్ద ఐదు ప్రదర్శన చేశారు. అమ్మవారికి ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి మహిళలు మొక్కులు తీర్చుకొని కోళ్లను బలిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# అమరావతి ఛాంపియన్‌షిప్‌ను క్రీడా ఉద్యమంగా విజయవంతం చేయాలి: శాప్ చైర్మన్ రవి నాయుడు

**జూలై 26 నుంచి ఆగస్టు 2 వరకు 175 నియోజకవర్గాల్లో పోటీలు**

**అధికారులతో శాప్ చైర్మన్, వీసీ మరియు ఎండీ వీడియో కాన్ఫరెన్స్**

**విజయవాడ:జులై 21(ప్రజా వీక్షణం)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'అమరావతి ఛాంపియన్‌షిప్'ను ఒక క్రీడా ఉద్యమంగా విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ రవి నాయుడు పిలుపునిచ్చారు. విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. భరణితో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారులు యూత్ సర్వీసెస్ అధికారులు, జిల్లా క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోటీల షెడ్యూల్‌ను వెంటనే ఖరారు చేసి అధికారికంగా ప్రకటించాలని అధికారులను ఆదేశించారు. జూలై 26 నుంచి ఆగస్టు 2 మధ్య రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఈ పోటీలను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించాలని స్పష్టం చేశారు. క్రీడల సమాచారం రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికీ చేరేలా విద్యాసంస్థలు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. మైదానాల కల్పన నుండి క్రీడాకారుల వసతుల వరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నాణ్యతతో పూర్తి చేసి అమరావతి ఛాంపియన్‌షిప్‌ను గ్రాండ్ సక్సెస్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఏపీలో 100% కేజీబీవీల్లో ఐసీటీ ల్యాబ్స్, స్మార్ట్ క్లాస్‌రూమ్స్!

## పార్లమెంట్‌లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నకు కేంద్రమంత్రి జయంత్ చౌదరి సమాధానం



**ఢిల్లీ/ఏలూరు జూలై 21:(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల రూపురేఖలు వేగంగా మారిపోతు న్నాయి. రాష్ట్రంలో ఉన్న మొత్తం 497 కేజీబీవీలలో డిజిటల్ విద్యను అందుబాటులోకి తెస్తూ ఐసీటీ ల్యాబ్స్, స్మార్ట్ క్లాస్ రూమ్స్ ఏర్పాటును 100 శాతం పూర్తి చేసినట్లు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు లోక్‌సభ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి లోక్‌సభ వేదికగా ఈ వివరాలను అందించారు.దేశవ్యాప్తంగా కేజీబీవీలలో ఐసీటీ ల్యాబ్స్, స్మార్ట్ క్లాస్ రూమ్స్ కల్పన ఇప్పటివరకు 70 శాతం మాత్రమే పూర్తి కాగా, ఆంధ్రప్రదేశ్ మాత్రం 100 శాతం లక్ష్యాన్ని సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేంద్రమంత్రి తెలిపారు. కేజీబీవీల బలోపేతానికి మౌలిక సదుపాయాలు, విద్యాబోధన, ఆర్థిక నిర్వహణ మరియు పరిపాలన అనే నాలుగు కీలక అంశాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు.నివేదిక ఆధారంగా 2022 సంవత్సరం నుంచి నాణ్యమైన, ఆధునిక విద్యాబోధనే లక్ష్యంగా ఈ డిజిటల్ సదుపాయాలను కల్పిస్తున్నట్లు మంత్రి చెప్పారు. వీటితో పాటు పాఠశాలల ఉన్నతీకరణలో భాగంగా అదనపు వసతి గృహాలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, భోజన సౌకర్యాలు, గ్రంథాలయాలు, క్రీడా ప్రాంగణాలు వంటి వసతులను కూడా పెద్దపీట వేస్తూ అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ ఆధునిక ల్యాబ్‌లు మరియు స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు గ్రామీణ బాలికలకు డిజిటల్ పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, వారిలో సాధికారతను పెంపొందించి అభ్యసన ఫలితాలను మెరుగు పరచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య అనేది ఉమ్మడి జాబితాలోని అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అర్హులైన ఉపాధ్యాయుల నియామకం, వారికి సమగ్ర శిక్షణా కార్యక్రమాలను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు కేంద్రమంత్రి జయంత్ చౌదరి తెలిపారు.

# అంకాలగూడెంలో ద్విచక్ర వాహనం దగ్ధం!

-- పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన దుండగులు

-- కక్షపూరితంగానే చేశారని బాధితుడి ఆరోపణ

**కొయ్యలగూడెం జులై 21(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల పరిధిలోని అంకాలగూడెంలో అర్ధరాత్రి వేళ ద్విచక్ర వాహనం దహనమైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుడు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన చెపుల వెంకట్రావు సోమవారం రాత్రి తన యూనికాన్ బైకును ఇంటి ముందు నిలిపి ఉంచారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు ఆ వాహనంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీంతో మంటలు చెలరేగి ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిబూడిదైంది.స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులే పాత కక్షలను మనసులో ఉంచుకుని, కావాలనే ఈ దురాగత్యానికి పాల్పడి ఉంటారని బాధితుడు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కొయ్యలగూడెం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.



# గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి





## మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖరం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 21 (ప్రజా వీక్షణం)**

గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను మరింత మెరుగుపరిచేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ముఖ్యంగా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల (సీఎస్‌సీ) నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తాడేపల్లిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.చంద్రశేఖరం సూచించారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్వహణపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖరం మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో సీఎస్‌సీల నిర్వహణ అత్యంత కీలకమని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ పరిశుభ్రమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో ముప్పిడి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించిన విధంగానే, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్వహణపై ప్రత్యేక.శ్రద్ధ తీసుకోవటంతోపాటు గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బి.రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలను సంపూర్ణ పరిశుభ్రంగా ఉంచాలంటే బహిరంగ మలవిసర్జన పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే 98 శాతం మేర ఈ లక్ష్యం సాధించామని, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్వహణను మరింత మెరుగుపరిస్తే మిగిలిన రెండు శాతం సమస్య కూడా పరిష్కారమవుతుందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ గా తల్లాప్రగడ రవిచంద్ర వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీ ఎం.రవి కిరణ్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరం ఆధునికమైతే... పోలీసింగ్ అంతకంటే ఆధునికం కావాలి





## ‘ఫ్యూచర్-రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్-2026’ సదస్సులో హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత దిశానిర్దేశం

**విజయవాడ జులై 21(ప్రజా వీక్షణం ):**

మారుతున్న కాలానికి అనుగుణంగా రూపాంతరం చెందుతున్న సరికొత్త నేరాలను సమర్థవంతంగా అరికడుతూ, పోలీస్ వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకురావడమే ధ్యేయంగా విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కన్వెన్షన్ హాల్ వేదికగా నిర్వహించిన “ఫ్యూచర్–రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్–2026” సదస్సు అత్యంత వైభవంగా జరిగింది. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, “నేరం ఆధునికమైతే... పోలీసింగ్ అంతకంటే ఆధునికం కావాలి” అని పోలీసు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ నేరగాళ్లు కొత్త దారులు వెతుక్కుంటున్నారని, దానికి సరిసమానంగా మన పోలీస్ వ్యవస్థ కూడా అడుగులు వేస్తూ నేరాలకంటే ముందే ఆలోచించాలని పిలుపునిచ్చారు .ముఖ్యంగా రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ సెక్యూరిటీ సవాళ్లు, ఆన్‌లైన్ హ్యాకింగ్ నేరాలను కట్టడి చేయడంపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు. దీంతోపాటు సమాజంలో మహిళలు మరియు చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ వారి రక్షణను మరింత కట్టుదిట్టం చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతతో ముడిపడి ఉన్న డ్రోన్ ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రత్యేక మేనేజ్‌మెంట్ వ్యవస్థను సిద్ధం చేయడంతో పాటు, ఆకస్మిక నేరాలను త్వరితగతిన అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు .రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు భవిష్యత్తు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు ఏపీ పోలీస్ శాఖను అన్ని విధాలా సిద్ధం చేస్తున్నామని, ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని హోంమంత్రి అనిత కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖలోని పలువురు ఉన్నతాధి కారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ : వి.వినోద్ కుమార్

**బాపట్ల: జూలై 21 ( ప్రజా వీక్షణం )**

రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల, కిమ్స్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం సందర్భంగా క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ బస్సుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.....ప్రజలు ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.శిబిరంలో నిపుణులైన వైద్యులు ఉచిత పరీక్షలు,వైద్య సలహాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,కార్యదర్శి షేక్.మస్తాన్ వలి,జిట్టా శ్రీనివాసరావు,కిమ్స్ వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కంప్యూటర్ ముందు కూర్చొని స్వయంగా (ఎల్ ఓ సీ ) లేఖ టైప్ చేసిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్!






## పదవి ముఖ్యం కాదు... బాధ్యతే ముఖ్యం!

**చింతలపూడి జులై 21(ప్రజా వీక్షణం)**

చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ప్రజాసేవలో మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు .మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయం ప్రజలతో ఎంతో సందడిగా మారింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఆలకిస్తూ, వారి నుంచి వినతులు స్వీకరిస్తూ ఎమ్మెల్యే ఎంతో బిజీగా గడిపారు.ఈ క్రమంలో కామవరపుకోట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎల్‌ఓసీ లేఖ కోసం రాగా, కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ సెలవులో ఉన్నట్లు తెలిసింది. ప్రజల పని ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతో, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఎమ్మెల్యే రోషన్ కుమార్ స్వయంగా కంప్యూటర్ వద్ద కూర్చొని ఆ లేఖను స్వయంగా టైప్ చేసి ప్రింట్ తీసి లబ్ధిదారులకు అందజేశారు.పదవి కంటే బాధ్యతే ముఖ్యమని, ప్రజల అవసరాలే తన తొలి ప్రాధాన్యమని చేతల్లో చూపించిన ఎమ్మెల్యే సేవాభావాన్ని చూసి అక్కడున్న ప్రజలు, నాయకులు ఆశ్చర్యపోతూ హర్షం వ్యక్తం చేశారు. “ప్రజల పని ముందు... సేవే నా ధ్యేయం” అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, ప్రతి చిన్న సమస్యకు తక్షణమే స్పందించే ప్రజా నాయకుడిగా సొంగా రోషన్ కుమార్ మరోసారి ప్రజల మనసులను గెలుచుకున్నారు.

GENERAL NEWS

ప్రజావీక్షణం దినపత్రిక

22 బుధవారం, జులై 2026 | 8 | www.prajaveekshanam.in

# 7:30 గంటల నాన్-స్టాప్ 'పట్టాభిషేకం'





## ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలబడే ఇళ్ల పట్టాల పంపిణీ

### తొలిరోజే 1,331 మందికి శాశ్వత పట్టాలు అందజేసిన మంత్రి నారా లోకేష్

### 'తండ్రికి మించిన ఓపిక తనయుడిది' అని కీర్తించిన ప్రజలు, నేతలు

**మంగళగిరి జులై 21 (ప్రజా వీక్షణం):**

మంగళగిరి నియోజకవర్గంలో మంగళవారం అరుదైన, మరపురాని ఘట్టం ఆవిష్కృతమైంది. సీకే కన్వెన్షన్ సెంటర్ వేదికగా నభూతో నభవిష్యత్ అన్నట్లుగా నాన్-స్టాప్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సాగింది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సుమారు 7:30 గంటల పాటు ఏకధాటిగా నిలబడే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి తన నిబద్ధతను చాటుకున్నారు.'మన ఇల్లు -- మన లోకేష్' కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ తొలిరోజే 1,331 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను అందజేశారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం 5:00 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది. అడుగు తీసి అడుగు వేయకుండా, అలసట అనేది లేకుండా ప్రతి లబ్ధిదారుడిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ పట్టాలను అందించారు. కేవలం పట్టా పత్రాలే కాకుండా, పండుగ వాతావరణం ఉట్టిపడేలా ప్రతి ఒక్కరికీ నూతన వస్త్రాలను బహుమతిగా అందజేసి వారి ముఖాల్లో ఆనందం నింపారు.సుదీర్ఘ సమయం పాటు ప్రజల మధ్యనే నిలబడి సేవ చేసిన మంత్రి లోకేష్ పట్టుదల, ఓపికపై స్థానికులు, ప్రజా ప్రతినిధులు ప్రశంసల వర్షం కురిపించారు. "ఓపిక, ప్రజాసేవలో లోకేష్ బాబు తన తండ్రి చంద్రబాబును మించిపోయారు" అని నాయకులు, ప్రజలు కొనియాడారు. సొంతింటి కల నెరవేరడమే కాకుండా, స్వయంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా గౌరవ ప్రదంగా పట్టాలు అందుకోవడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# దేశ రాజధాని లో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండించండి

### సి.హెచ్.గంగయ్య బాపట్ల జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి

**బాపట్ల : జూలై 21 ( ప్రజా వీక్షణం )**

మంగళవారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా సీపీఎం కార్యదర్శి సీ.హెచ్.గంగయ్య మాట్లాడుతూ.....బిజెపి పాలనలో దేశంలోని విద్యా వ్యవస్థ విధ్వంసానికి గురవుతోందని,ఢిల్లీలో పోలీసుల దాష్టీకం దేశానికి ప్రమాదకరమని అన్నారు నీట్ ప్రశ్న ప్రతాల లీకేజి నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రముఖ పర్యావరణ కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన దీక్షపై కేంద్ర నిర్బంధాన్ని ఖండిస్తూ,ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థి, యువజన ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ సోమవారం నాడు ఢిల్లీ పోలీసులు విద్యార్థులపై విచక్షణ రహితంగా విరుచుకుపడుతూ లాఠీ ఛార్జ్ చేయడం అన్యాయమని ప్రశ్న పత్రాల లీకేజిపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల పట్ల పోలీసుల దాష్టీకం అత్యంత దారుణమన్నారు.విద్యార్థులపై ఉక్కు పాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పేర్కొన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు, యువకుల న్యాయమైన డిమాండ్లకు అనేక పార్టీలు మద్దతు తెలిపితే రాష్ట్రంలో ప్రధాన పార్టీలుగా ఉన్న టిడిపి, వైసిపి మౌనంగా ఉండడం శోచనీయమన్నారు.దేశంలో జరుగుతున్న అరాచకాలను పార్లమెంట్‌లో అన్ని పార్టీలూ అడ్డుకుంటుంటే,రెండు పార్టీలు మౌనం వహిస్తున్నాయని వివరించారు.మోడీ నిరంకుశ పాలనపై ప్రజలంతా గళం విప్పాలని, బిజెపి దుష్టపాలనకు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు.అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని, లాఠిఛార్జి, టియర్ గ్యాస్ ప్రయోగానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మోడీ మౌనం దేశానికి ప్రమాదకరమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎన్. కోటేశ్వరరావు కే.నాగేశ్వరరావు ఐద్వాబాపట్ల జిల్లా కార్యదర్శి టి.సుభాషిని సిపిఎం పార్టీ నాయకులు కె.శరత్, మణిరాజ్,ఉదయ్ తదితరులు ప్రసంగించారు.




# కొయ్యలగూడెం జనసేన నాయకుడిపై దాడి కేసు







## ఏ1 ముద్దాయికి 14 రోజుల రిమాండ్

**కొయ్యలగూడెం జులై 21(ప్రజా వీక్షణం ):**

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సతీష్‌పై దాడి చేసిన కేసులో ఎ1 ముద్దాయి కొందరి సుబ్బారావును మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల కథనం ప్రకారం... సతీష్‌పై దాడికి పాల్పడిన కేసులో నిందితుడైన సుబ్బారావును అదుపులోకి తీసుకున్న పోలీసులు, అనంతరం ఆయనను జంగారెడ్డిగూడెం మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి, ముద్దాయికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు. దీంతో పోలీసులు నిందితుడిని సబ్ జైలుకు తరలించారు.

# దస్తావేజు లేఖర్లు నిర్వహిస్తున్న

### పెన్ డౌన్ కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు

### కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 396 ను వెంటనే ఉపసంహరించుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు

**తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 21 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం దస్తావేజు లేఖర్లు స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఎదుట చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ మంగళవారం సంఘీభావం తెలిపింది. దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బుద్ధవరపు సుబ్బారావును కిలిసి సీపీఎం నాయకులు మద్దతు ప్రకటించడంతో పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమానికి సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న దస్తావేజు లేఖర్ల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన 396 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అడుగుల కు రాష్ట్ర ప్రభుత్వం మడుగులు అద్దుతుందని ఎద్దేవా చేశారు. సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో లైసెన్సులను పునర్ధించాలని కమిషన్ పెంచాలని, సర్వర్లు ను బలోపేతం చేయాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్.ఆర్.ఓకు బదులుగా ఆర్ఎస్కె రిజిస్ట్రేషన్ సర్వీస్ కేంద్ర పేరుతో ప్రైవేట్,సైబర్ సెంటర్లు, మీ సేవ కేంద్రాలు లో దస్తావేజులు తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దుయ్యబట్టారు. జీవో నెంబర్ 396 ను రద్దుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, 2029లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జవ్వాది శ్రీను, దేశంశెట్టి సతీష్,పోతు శ్రీను, బాణం రమేష్, కన్నంరెడ్డి శివాజీ, బి.నాగ సత్యనారాయణ,అన్నం చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలి

### జులై 31న 'చలో కలెక్టరేట్'ను జయప్రదం చేయండి: సీఐటీయూ పిలుపు

**గండేపల్లి, జులై 21 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో జులై 31న నిర్వహించనున్న 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు (సీఐటీయూ ) ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో కలిసి మంగళవారం పోస్టర్ ఆవిష్కరిం చారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.సి.హెచ్. సుప్రజ మాట్లాడుతూ... ఐసిడిఎస్ పథకం ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్త యినప్పటికీ, నేటికీ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలను పూర్తిస్థాయి కార్మికులు గా గుర్తించకపోవడం విచారకర మన్నారు. గతంలో సాగించిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వర్కర్‌కు రూ24,800/-, హెల్పర్‌కు రూ 20,300/-ల చొప్పున వేతనం చెల్లించా లని గుజరాత్ హైకోర్టు చారిత్రా త్మక తీర్పునిచ్చిందని గుర్తుచేశారు. అయినప్ప టికీ, కేంద్రంలో 2014 నుండి, రాష్ట్రం లో 2019 నుండి అంగ న్వాడీలకు వేతనాలు పెంచలేదని ఆగ్రహా ం వ్యక్తం చేశారు.42 రోజుల పాటు సాగిన చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జులై నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం రాతపూర్వక మినిట్స్ ఇచ్చినప్పటికీ, ఆ హామీని నేటికీ అమలు చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.యాప్‌ల పేరుతో తీవ్ర ఒత్తిడి నూతనంగా ప్రవేశా ఎట్టిన 'నవచైతన్యం' వంటి రకరకాల మొబైల్ యాప్‌ల కారణంగా అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని సుప్రజ ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ పథకానికి బడ్జెట్‌లో కేవలం రూ 21,900 కోట్లు మాత్రమే కేటాయి ఓంచి, సరిపోను నిధులు ఇవ్వకుండా యాప్‌ల సాకుతో లబ్ధిదారుల



సంఖ్యను తగ్గించి పథకాన్ని వీక్ చేస్తున్నారని విమర్శించారు. ఒకవై పు 'ప్రభుత్వ ఉద్యోగులు' అనే నెపంతో అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తిం పజేయకుండా కోత విధిస్తూ, మరోవైపు వేతనాలు పెంచకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు .అంగన్వాడీలతో పాటు ఆశా, మధ్యాహ్న భోజన, వివోఏ తదితర స్కీమ్ వర్కర్లంద రికీ పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జులై 31న విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే భారీ ధర్నాలో అంగన్వాడీలు, స్కీమ్ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల నాయకులు గోపినాయక్, నాయకులు జావలేశ్వరి, సౌజన్య, కరుణకుమారి, రాజకుమారి, రోజారాణి, నాగేందమ్మ, బలకుమారి తదితరులు పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# ఎల్‌నీనో ప్రభావం.. వర్షా భావాన్ని ఎదుర్కొనేందు కు ప్రత్యేక కార్యాచరణ మంత్రి పొంగులేటి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఎల్‌నీనో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యం లో వర్షాభావ పరిస్థితుల ను సమర్థంగా ఎదుర్కొనేం దుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించి నట్లు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఐఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధి కారిగా నియమించినట్లు తెలిపారు. రైతులు వరి, పత్తికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యా మ్నాయ పంటలను ఎంచు కునేలా వ్యవసాయ అధి కారులు అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. దేవా దుల ప్రాజెక్టు మోటార్లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకుని తాగు నీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ, లెమన్ గ్రాస్ వంటి తక్కువ నీటి అవసరమ య్యే ఆదాయ పంటలను ప్రోత్సహించాలని, పశువు లకు తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు దేవాదుల ప్రాజెక్టు నిర్వహణ, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా యూరియా అందుబాటు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై పలు సూచ నలు చేశారు. జిల్లాల కలెక్టర్లు ఎల్‌నీనో పరిస్థితు లను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవగాహన కార్యక్రమాలు, తాగునీటి భద్రత, పంట మార్పిడి ప్రణాళికలపై చేపడుతున్న చర్యలను వివరించారు.




# ఎల్‌నీనో కంటింజెన్సీ ప్లాన్ బుక్‌లెట్ ఆవిష్కరణ

## రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

2026 వానాకాల పంట సీజన్ కు సంబంధించి వ్యవసాయ శాఖ రూపొం దించిన 'ఎల్‌నీనో కంటింజె న్సీ ప్లాన్--2026' బుక్‌లెట్ తో పాటు పంటల క్యాలెండ ర్లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హనుమ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ప్రజాప్రతినిధు లు ఆవిష్కరించారు.అనంతరం వర్షాభావ పరి స్థితులను దృష్టిలో ఉంచు కుని ప్రత్యామ్నాయ పంట ల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో హసన్ పర్తి, ఎల్కతుర్తి, దామెర, భీమ దేవరపల్లి మండలాల రైతులకు సబ్సిడీపై కంది, పెసర విత్తనాల ప్యాకెట్లను మంత్రులు పంపిణీ చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నా య పంటలు సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాల ని రైతులకు సూచించారు.




# సుజాత విద్యానికేతన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో వన మహోత్సవం సంద ర్భంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడు తూ, గత 34 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం సుమారు వెయ్యి మొక్కలు నాటుతూ ఇప్పటివరకు 30 వేలకుపైగా మొక్కలను నాటి సంరక్షించామని తెలిపారు. ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించి, విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా నే పర్యావరణాన్ని కాపాడ గలమని అన్నారు.కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అభివృద్ధి అధికా రి సుమనదేవి, మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, వడుప్సా జిల్లా ప్రధాన కార్యదర్శి వలస జ్ఞానేశ్వర్ రావు, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ఏడాది పాటు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

కేటీఆర్ నిరుద్యోగ భరోసా కార్యక్రమంలో భాగంగా పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న నిరుద్యోగ యువత కు ఏడాది పాటు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందించను న్నట్లు బీఆర్ఎస్ హసన్ పర్తి మండల అధ్యక్షుడు డాక్టర్ బండి రజినీకుమార్ తెలిపారు. గ్రూప్-2, గ్రూప్- 3, ఎస్సై, కానిస్టేబుల్ తది తర పోటీ పరీక్షలకు సంబంధించిన ఈ శిక్షణ కార్యక్రమం (జూలై 22)న నేడు హనుమకొండలోని న్యూ రాయల్ గార్డెన్స్‌లో ప్రారంభమవుతుందని చెప్పారు. ఆసక్తి గల యువ త తమ వివరాలను 89850 96699 నంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించి నమోదు చేసు కోవాలని కోరారు.



# సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## -- సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ (సి ఐ టి యు) ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్.

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూలై 20 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ సిర్పూర్ పేపర్ మిల్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఈరోజుతో 63వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కార్మికులు తమ నిరసనను తెలియజేస్తూ నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ (సి ఐ టి యు) ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని ది సిర్పూర్ పేపర్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను 2018 ఆగస్టు నెలలో జేకే పేపర్ లిమిటెడ్ యాజమాన్యం టేకోవర్ చేసిందన్నారు. ప్రస్తుతం సంస్థలో 373 మంది శాశ్వత కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులతో కలిపి సుమారు 2,168 మంది పనిచేస్తున్నారని తెలిపారు.సంస్థ పునఃప్రారంభమై ఏడేళ్లు పూర్తయినా ఇప్పటికీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడంతో వేతన ఒప్పందాలు, సేవా నిబంధనలు మరియు ఇతర కార్మిక సమస్యలు పరిష్కారం కాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రధాన గేటు వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు.పేపర్ మిల్ యాజమాన్యం గుర్తింపు ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించకుండా కొందరు కార్మికులను ప్రలోభాలకు గురిచేసి ఒప్పందాలు చేసుకునే ప్రయత్నాలు చేయడం సరైన విధానం కాదని విమర్శించారు. సిర్పూర్ పేపర్ మిల్లులో వెంటనే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల్లో విజయం సాధించిన గుర్తింపు సంఘంతోనే వేతన ఒప్పందం (అగ్రిమెంట్) చేయాలని డిమాండ్ చేశారు.అలాగే, ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా ఉన్న హైకోర్టు కేసును పేపర్ మిల్ యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రాములు, వివిధ కార్మిక సంఘాల నాయకులు షబ్బీర్, ఎన్. శ్రీనివాస్ రాజేష్, నబి, రాజమొగిలి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 24న విశ్వదుర్గేశ్వరి అమ్మవారికి శాకంబరీ దేవి మహోత్సవం

## తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్ల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 21 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం పట్టణంలోని విశ్వ దుర్గేశ్వరి పేటలో కొలువైన శ్రీ విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందేశ్వర స్వామి వారి ఆలయంలో ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 24న అమ్మవారికి శాకంబరీ దేవి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చనున్నామని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిం చనున్నా మని తెలిపారు. శాకంబరీ దేవి అలం కారంలో దర్శనమి వ్వనున్న విశ్వ దుర్గేశ్వరి అమ్మవారిని భక్తులు దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, లోక కల్యాణం, పాడిపంటల సమృద్ధి, సకా లంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పించి ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర



మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శాకంబరీ దేవిగా అలంకరించనున్న విశ్వ దుర్గేశ్వరి అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిం చటంతోపాటు వేద పండితుల ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి వికాస్ రాజ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించా రు. సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లు, పోలీసు, రవాణా, ఆర్అండ్‌బీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహిం చారు. జాతీయ రహదారు లపై ప్రమాదాల బ్లాక్‌స్పాట్ల ను గుర్తించి భద్రతా చర్య లు చేపట్టడం, రహదారి భద్రత కమిటీ సమావేశాల ను ప్రతి నెల నిర్వహించ డం, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచడం, క్షత గాత్రులకు తక్షణ వైద్యం అందించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు.




# చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి లో చిరు వ్యాపా రులకు గొడుగులను వర్ధ న్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ఎండ, వాన ల్లో ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులకు అండ గా నిలిచే ఉద్దేశంతో నిర్వ హించిన ఈ సేవా కార్యక్ర మం అభినందనీయమ న్నారు. సమాజానికి ఉప యోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో రోటరీ క్లబ్ ప్రతి నిధులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష... విద్యాధికారి వాసాల ప్రభాకర్.

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూలై 20 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కాగజ్ నగర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష (ప్రారంభ పరీక్ష) ను ఈ రోజు, రేపు రెండు రోజులు ఆన్లైన్ లో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బ్రాంచి సర్సిల్క్ పాఠశాలను సందర్శించి, ప్రధానోపాధ్యాయులుకు పలు సూచనలు చేశారు. ఈసారి తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా ఆన్లైన్ లో పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల సమాధానాలను వెంట వెంటనే ఆప్లో నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులు 100% పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మరియు సి ఆర్ పి మధుకర్ పాల్గొన్నారు.



# ప్రజా వీక్షణంన్యూస్' కథనానికి వెంటనే స్పందన...

## కొత్త టాయిలెట్, వార్డెన్ నివాస భవనం నిర్మాణానికి ఆదేశాలు....

## శిథిల భవనాల తొలగింపు, విద్యార్థుల భద్రతకు చర్యలు....

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూలై 21 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఆశ్రమ పాఠశాల సమస్యలపై ప్రజా వీక్షణం న్యూస్ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను పరిశీలించిన అనంతరం పలు చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచు కుని నూతన టాయిలెట్ నిర్మించాలని, శిథిలావస్థకు చేరుకున్న భవనాలను తొలగించి వాటి స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రమాదకర స్థితిలో ఉన్న తరగతి గదుల్లో విద్యార్థులను కొనసాగించకుండా, వారిని సురక్షితమైన క్లాస్ రూమ్‌లకు తరలించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో నూతన వార్డెన్ నివాస భవనం (క్వార్టర్స్) నిర్మించేందుకు చర్యలు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హెడ్‌మాస్టర్, వార్డెన్ అధికారులకు చెప్పారు. విద్యార్థుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ పనులను




త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజులలో నూతన వార్డెన్ ను నియమిస్తామని చెప్పారు. అలాగే వాచ్మెన్ ను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. తదనంతరం కొత్తగా వచ్చిన డి డి కి ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేశారు.

# జోడేఘాట్‌లో కొమురం భీంకు నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క..

## పట్నాపూర్, బాబెఝరి, కొలాంగూడలో సర్ ప్రక్రియపై సమీక్ష..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూలై 21 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని జోడేఘాట్‌లో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి, జల్--జంగల్--జమీన్ కోసం పోరాడిన వీరుడు కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జోడేఘాట్, పట్నాపూర్, బాబెఝరి, కొలాంగూడ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు,బీఎల్ఏ ఇంచార్జీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడైన ఓటరిని గుర్తించి, వారి వివరాలను పరిశీలిస్తూ సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ నాయకులు ప్రజల మధ్యే ఉండి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుజాయిద్ ఖాన్,పెందోర్ రాజేశ్వర్, సాదిక్ దేస్ముక్, దండుగుల వెంకటేశం , తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయంలో "స్పార్క్ 3.0" పారిశ్రామిక అన్వేషణ బూట్‌క్యాంప్ ప్రారంభం

తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 21 (ప్రజా వీక్షణం)

డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (రాజమహేంద్రవరం) సంయుక్త ఆధ్వర్యంలో యువ వ్యవసాయ ఆవిష్కర్తల్లో పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో ఐదు రోజులపాటు నిర్వహించనున్న స్పార్క్ 3.0 -- పారిశ్రామిక అన్వేషణ బూట్ క్యాంప్ కార్యక్రమాన్ని వర్శిటీ ప్రాంగణంలోని ఉద్యాన కళాశాలకు చెందిన హార్టీ-బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (హెచ్‌బీఐసీ) లో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్శిటీ ఉపకులపతి డాక్టర్ కె.ధనుంజయరావు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశంలో ఆవిష్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి విశేష సేవలందించిన రతన్ టాటా సేవలను స్మరించారు. విశ్వ విద్యాలయాలు, పరిశ్రమల మధ్య భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త" అనే ఆశయ సాధనకు ఈ బూట్‌క్యాంప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో విలువ ఆధారిత ఉత్పత్తులు, సాంకేతికత ఆధారిత స్టార్టప్‌లు,స్వయం ఉపాధి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ బి.ప్రసన్న కుమార్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ సి.మధుమతి, పారిశ్రామిక, అంతర్జాతీయ కార్యక్ర




మాల సంచాలకురాలు డాక్టర్ టి.పద్మలత, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్.బి.వి. చలపతిరావు, హెచ్‌బీఐసీ అధిపతి, విస్తరణ విద్య ప్రొఫెసర్ డాక్టర్ ఈ.కరుణశ్రీ తదితరులు పాల్గొని ఉద్యాన రంగంలో పారిశ్రామిక అవకాశాలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. బూట్‌క్యాంప్‌కు ఎంపికైన విద్యార్థులు తమ ఆలోచనలు, లక్ష్యాలను పంచుకుంటూ, ఈ శిక్షణ తమలో పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించి భవిష్యత్తులో విజయవంతమైన వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి విలువైన అవకాశాన్ని కల్పించిన విశ్వవిద్యాలయం నిర్వాహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించిన తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి

తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 21 (ప్రజా వీక్షణం)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) రాష్ట్ర సచివాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, నాయకులు - కార్యకర్తల సమన్వయం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో బాబ్జి చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసిందని తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు బాబ్జి తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి కార్యకర్తలందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారని వివరించారు. బాబ్జీతోపాటు తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించటం విశేషం.



# వైభవంగా జరుగుతున్న ఆషాడ నవరాత్రి ఉత్సవాలు

## భక్తులతో పోటెత్తిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం ప్రాంగణం

శివ్వంపేట,జులై 21 ( ప్రజా వీక్షణం ) :

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నెలకొల్పిన శ్రీ భగలాముఖి ఆషాడ మాసం నవరాత్రి ఉత్సవాలు గత ఏడు రోజులుగా వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. అమ్మవారి దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుండి విలాదిగా పెద్ద ఎత్తున భక్తులు వస్తూ శ్రీ భగలాముఖి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. శ్రీ భగలాముఖి శక్తిపీఠం వ్యవస్థాపకులు ప్రముఖ వేద పండితులు శాస్త్రుల వెంకటేశర్మ ఆధ్వర్యంలో ఆషాడ ఉత్సవాలు శక్తిపీఠంలో ఘనంగా జరుగుతున్నాయి తెలంగాణ ప్రాంతంలోనే అరుదైన ఆధ్యాత్మిక కే క్షేత్రంగా పేరుగాంచడంతో హైదరాబాద్ తో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీ సంఖ్యలో భక్తులు చేరుకొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఏడవ రోజు శ్రీ భగలాముఖి అమ్మవారు శ్రీ ధూమవతి దేవత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా అనేకమంది మహిళలు అమ్మవారికి అభిషేక అర్చనలు చేయించుకున్నారు. అనంతరం విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పూజా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులధితో శక్తిపీఠం ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కడకల్లాడుతూ ఉత్సవాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.



# ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ ను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు

శివ్వంపేట, జూలై 21 ( ప్రజా వీక్షణం ) :

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్ 288 లోని పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి,ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ ను టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, ప్రత్యేకంగా సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు, ప్రభుత్వ బి ఎల్ ఏ లు,సమన్వయంతో కలిసి పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్,అన్నారం గోపాల్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందడి సుదర్శన్ రెడ్డి, లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కావలి గోపాల్, ఎర్రోళ్ల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎత్తి రాజారావు, దానం పూర్ణచందర్రావు, నిశాంత్ రెడ్డి, లోకేష్, రాము గౌడ్,కావలి నవీన్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఓ లు, జయభేరి గోపాల్ రెడ్డి, కుంట శ్రీనివాస్,వెంకట రెడ్డి, అశోక్ రెడ్డి,అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్,చింటూ, సందీప్, బి ఎల్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



# పశ్చిమాసియా యుద్ధంతో అమెరికా అడ్వైజరీ జారీ

## ప్రపంచంలోని అమెరికాను పౌరులకు హెచ్చరికలు - అప్రమత్తంగా ఉండాలని సూచనలు

వాషింగ్టన్,జూలై21( ప్రజా వీక్షణం )

:పశ్చిమాసియాలో రోజురోజుకూ ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పౌరులకు 'వరల్డ్‌వైడ్ కాషన్' పేరుతో భద్రతా హెచ్చరిక జారీ చేసింది. అమెరికన్లు విదేశాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించింది. పశ్చిమాసియలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా ప్రయోజనాలు, పౌరులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలను కచ్చితంగా పాటించాలని పౌరులకు సూచించింది. వసరం లేని ప్రయాణాలను నివారించాలని, జనసమ్మర్ధ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక వార్తలు, భద్రతా హెచ్చరికలను నిరంతరం గమనించాలని, సమీపంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సూచనలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించింది. గత కొద్ది రోజులుగా ఇరాన్‌పై అమెరికా వరుస దాడులు చేస్తోంది .

# గోండ్‌గూడ వాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తా ఆత్రం సుగుణక్క....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: జులై 21 ( ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం బాబెఝరి గ్రామపంచాయతీ పరిధిలోని గోండ్‌గూడా వాగుపై వంతెన నిర్మాణం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. సోమవారం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు గోండ్‌గూడా వాగును కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి సుగుణక్క పరిశీలించారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల గోండ్‌గూడా గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు సుగుణక్క దృష్టికి తీసుకువచ్చారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులు, రైతులు, గర్భిణీలు, అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సందర్బంగా సుగుణక్క మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ ఉ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి గోండ్‌గూడా వాగుపై శాశ్వత వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిర ఫెల్లోషిప్, జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుజాయిద్ ఖాన్,పెందోర్ రాజేశ్వర్, సాదిక్ దేస్ముక్, దండుగుల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు ఊరట

## రెండో నెంబర్ ప్లాట్‌ఫారంపై మరుగుదొడ్లు అందుబాటు

**ప్రజా వీక్షణం , గోదావరిఖని :**

రామగుండం రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ప్లాట్‌ఫారంపై మరుగుదొడ్లు సరిగా అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ జీన్స్ రామగుండం రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రామగుండం రైల్వే ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టి మరుగుదొడ్లను పూర్తిగా శుభ్రపరచించి ప్రయాణికుల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి సహకరించిన రామగుండం రైల్వే ఉన్నతాధికారులకు డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ జీన్స్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ప్రయాణికుల తరపున అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కీ ఇన్స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ మరియు హెల్త్ ఇన్స్పెక్టర్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు అలాగే భవిష్యత్తులో కూడా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.



# గోరింటాకు వేడుకల్లో మహిళలతో సందడి చేసిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి...





**ప్రజా వీక్షణం ,గోదావరిఖని :**

శ్రీ లక్ష్మీ గణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీలో అత్యంత వైభవంగా నిర్వహించిన గోరింటాకు వేడుకలు మహిళల సందడి, సంప్రదాయ కళా వైభవంతో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి గోరింటాకు పెట్టించుకొని, వారి ఆనందోత్సాహాల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మహిళల చేతుల మీదుగా తరతరాలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. గోరింటాకు వంటి సాంప్రదాయ వేడుకలు మహిళల మధ్య ప్రేమ, ఆప్యాయత, ఐక్యతను పెంపొందించడమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఆధునిక జీవనశైలిలో కూడా మన సంప్రదాయాలను కాపాడుకుంటూ యువతకు వాటి గొప్పతనాన్ని పరిచయం చేయాల్సిన అవసరం ఉంద న్నారు .అనంతరం మహిళలతో కలిసి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, సంప్రదాయ గీతాలు, వినో ద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు. మహిళ లతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకు న్నారు. మహిళలు ఆమెకు ఘన స్వాగ తం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వీణ, బైరి శ్రీదేవి, గడ్డం ధనశ్రీ, వంగల స్వాతి, బి. శ్రీలత, తాజంపురం సంధ్యారాణి, జక్కన రాజమణి, రమ్య, రాధిక, సాయి ప్రియ, భైరభట్ల సారథి, ఓదెల పద్మావతి, నడిపెల్లి అంజలి, కొక్కుల అనిత, దేవునూరి స్వప్నతో పాటు మార్కండేయ కాలనీకి చెందిన మహిళలు, యువతు లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

**ప్రజా వీక్షణం , గోదావరిఖని:**

గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్‌లో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, భవ్య కంటి దవాఖాన సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవ్య విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందించారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రౌతు గణేష్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు మంచి కంటిచూపు ఎంతో అవసరమని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, ఫౌండేషన్ సభ్యులు కోలేటి విశాల్, కామెర శ్రీనిత్, రిషి, మీస వికాస్, మార్క ఆశ్రిత్ గౌడ్, విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావుకు గౌరవ డాక్టరేట్






## ఘనంగా సత్కరించిన యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ జూలై 21 ప్రజా వీక్షణం**

అమెరికాలోని మేరీల్యాండ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న కరీంనగర్ డైరీ చైర్మన్ డా. చలిమెడ రాజేశ్వర్ రావును బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సత్కరించి అభినందించారు. గత 40 ఏళ్లుగా పాడి పరిశ్రమ అభివృద్ధికి, వేలాది మంది పాడి రైతుల సంక్షేమానికి రాజేశ్వర్ రావు చేసిన సేవలకు గుర్తింపుగానే ఈ గౌరవం లభించిందని సునీల్ రావు కొనియాడారు. డైరీ రంగంలో మరిన్ని సేవలు అందించి కరీంనగర్ డైరీకి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వ్యవసాయంపై దొంగల దెబ్బ.. ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్, ఆయిల్ చోరీ

## కొత్తపల్లి శివారులో ఘటన.. చీకట్లోకి సాగునీరు -- రైతుల్లో ఆందోళన

**తాండూర్: ప్రజా వీక్షణం**

తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని దుండగులు వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్లు, కాయిల్, ఆయిల్‌ను అపహరించారు. కొత్తకొండ ఆశమ్మకు చెందిన పొలంలోని బోరు వద్ద పలువురు రైతులు వినియోగిస్తున్న ట్రాన్స్ఫార్మర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీకి పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనతో పలు ఎకరాల వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సాగునీరు అందక నారుమడులు ఎండిపోయే ప్రమాదం ఏర్పడటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే సాగు కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని, ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం కారణంగా పంటలు దెబ్బతింటే తీవ్ర ఆర్థిక నష్టం తప్పదని రైతులు వాపోయారు. ఘటనపై వెంటనే పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్‌ను ధ్వంసం చేసి చోరీకి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరంగా కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.



# పెద్దదేవర (దుర్గమ్మ) రెండు రోజుల కొలుపు జాతరలి





**కమాన్ పూర్ ప్రజా వీక్షణం జూలై 21.**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ దేవత పెద్దదేవర (దుర్గమ్మ) రెండు రోజుల కొలుపు జాతరకు గ్రామ ప్రజలు సర్వ సన్నాహాలు చేశారు. ఆషాఢమాసంలో గ్రామదేవతలకు బోనా లు సమర్పించడం తెలంగాణ సంప్రదాయం. ఇందులో భాగంగా కల్వచర్లలోని పోచమ్మగుడి ఆవరణలో నెలకొని ఉన్న పెద్దదేవర అమ్మవారికి తొలిఏకాదశి పండుగకు ముందు ప్రతి ఏటా మొక్కుబడిగా బోనం చెల్లిస్తారు. ఐదేళ్లకొకసారి మాత్రమే దుబ్బుల పూజారులచే రెండు రోజుల పాటు పెద్ద ఎత్తున కొలుపు నిర్వహిస్తారు. గత కొలుపు జరిగి నాలుగేళ్లు కావడంతో ఈ 22, 23వ బుధవారం, గురువారం రోజులలో కొలు పు జాతర నిర్వహిం చేందుకు గ్రామం లోని ఆయా కులసం ఘ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ జాతర ఖర్చును అమ్మవారి భక్తులైన సుమారు 300 కుటుంబాలు భరిస్తున్నా యి. జాతర రెండో రోజు గురువారం అమ్మ వారిని దర్శించుకుని గ్రామంలో సుఖ సంతోషాలు, ఆరోగ్యం, మంచి వర్షాలు, పంటలు బాగా పండాలని, ఎటువంటి రోగాలు, ఆపదలు రాకుండా చూడాలని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అమ్మవారికి బలిచ్చిన మేక రక్తంతో తడిపిన జొన్న ఘట్క సర్వును స్వీకరించి ప్రతి ఇంటి ఆవరణలో చల్లుతారు. చివరగా అమ్మవారికి మేకలను కోసి ఇంటిల్లిపాది కలిసి భోజనం చేయడంతో కొలుపు ముగుస్తుంది. ఈ కొలుపు జాతరలో మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ, ముదిరాజు, యాదవ, మాదిగ, మాల, రజక, కుర్మ, మేరు, మంగలి, కుమ్మరి, మేదరి తదితర కులాల వారు అందరూ సంయుక్తంగా పాల్గొని గ్రామ ఐక్యతను చాటనున్నారు. కావున కల్వచర్ల గ్రామస్తులు, దుర్గమ్మ (పెద్దదేవర) భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని గ్రామ కుల సంఘ ప్రతినిధులు కోరారు.

# రామ్‌చరణ్‌తో సుకుమార్ మూవీ

## హీరోయిన్‌గా రష్మిక అంటూ ప్రచారం



క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది.

# 'ఓకూ' పేరుతో న్యూట్రిషన్ కంపెనీని ప్రారంభించిన సాక్షి అగర్వాల్

నాణ్యమైన పోషకాహార ఉత్పత్తులను అందించడమే లక్ష్యమని వెల్లడి తన కంపెనీకి తానే బ్రాండ్ అంబాసిడర్ గా ఉండటం గర్వంగా ఉందన్న సాక్షి దక్షిణాది సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాక్షి అగర్వాల్, ఇప్పుడు వ్యాపార రంగంలోకో శ్రద్ధ తీసుకున్నట్లు వెల్లడించారు.ప్రజల నమలా న్యూట్రిషన్ బ్రాండ్లకు సినీ ప్రముఖులుకు తానే స్వయంగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం ఎంతో లతో ఎంత శైలిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సంస్థను ప్రారంభించినట్లు వివరించారు.



# టాక్సిస్ నుంచి మనసాగదే.. పాట విడుదల

యశ్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'టాక్సిక్' గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 26న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా 'మనసాగదే.. ' అంటూ సాగే పాటను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. తనిష్ బాగ్చి, అర్స్లాన్ నిజామి, ఫహీమ్ అబ్దుల్లా స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. సిద్దార్థ్ బస్రూర్ ఆలపించారు. యశ్‌తో (జజీబర) పాటు, నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్‌లు ఈ మూవీలో నటిస్తున్నారు ఓ సరికొత్త యాక్షన్ డ్రామాగా గీతూ మోహన్ దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు అర్థమవుతోంది.



# పంద్రాగస్ట్ పోటీలో సూర్య, నయనతార



తమిళ సినీ పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోరు జరగనుంది. గతంలో 'గజిని', 'ఆధవన్', 'మాస్సు ఎంగిర మసిలామణి' వంటి చిత్రాల్లో కలిసి నటించిన స్టార్ హీరో సూర్య, లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పుడు ఒకరికి ఒకరు బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా మారబోతున్నారు.సూర్య హీరోగా తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ / సన్స్' మరియు నయనతార ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'హాయ్ ' చిత్రాలు రెండూ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్నాయి. దీంతో స్వాతంత్య దినోత్సవ సెలవులను లక్ష్యంగా చేసుకుని ఈ రెండు సినిమాలు నేరుగా పోటీ పడనున్నాయి. మొదట 'విశ్వనాథ్ / సన్స్' చిత్రాన్ని ఆగస్టు 14న విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అనంతరం నయనతార నటించిన 'హాయ్' మూవీ మేకర్స్ కూడా అదే తేదీని రిలీజ్ డేట్‌గా ప్రకటించడంతో బాక్సాఫీస్ రేసు మరింత ఆసక్తికరంగా మారింది. 'హాయ్' చిత్రానికి లోకేష్ కనగరాజ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన విష్ణు ఏడవన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కవిన్ హీరోగా నటిస్తుండగా, కె. భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు, వీటీవీ గణెళిష్, సత్యన్, అమృత శ్రీనివాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, 7 స్క్రీన్ స్టూడియో, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు 'విశ్వనాథ్ / సన్స్' చిత్రంలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన హృద్యమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఒకవైపు ఫ్యామిలీ డ్రామాతో సూర్య, మరోవైపు రొమాంటిక్ కామెడీతో నయనతార ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ పోటీ ఎలా ఉండ... ...సక్తి సినీ అభిమానుల్లో నెలకొంది. స్వా... ...తమిళ సినీ పరిశ్రమలో ...



# ఎన్టీఆర్,త్రివిక్రమ్ గాడ్ ఆఫ్ వార్

## హీరోయిన్‌గా కియారాపై చర్చ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. నటుడు సిద్దార్థ్ మల్హోత్రాను వివాహం చేసుకున్న తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే త్రివిక్రమ్ దర్శకత్వంలోని 'గాడ్ ఆఫ్ వార్' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com